నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,28 నవంబర్ 2024 8 పేజీలు

## గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్‌చే వివిధ సంస్థలకు బియ్యం పంపిణీ







**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ త్రికళ ఆధ్వర్యంలో ట్రస్టీ చెన్న జనార్దన్ రావు జీవన్ సంధ్య వృద్ధాశ్రమానికి 200 కేజీలు, అలాగే లార్డ్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హెూమ్ వారికి 150 కేజీలు అలాగే నిడదవోలు లెపర్సీ కాలనీ వారికి 300 కేజీలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం వాణి అందజేశారు.వారికి చెన్నా జనార్దన్‌రావు కృతజ్ఞతలు తెలుపుతూ,వారిసహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ఈకార్యక్రమంలో వాలంటీర్లు

- తరువాయి 2లో..

### 48 గంటల్లో 'ధాన్యం' రైతుల ఖాతాల్లో

# నగదు జమ

**- మంత్రి కొలుసు పార్థసారధి**



**నూజివీడు/చాట్రాయి,మేజర్‌న్యూస్ :** గతంలో ఎన్నడూ లేనివిధంగా ధాన్యం కొనుగోలు చేసిన రైతుల ఖాతాల్లో 48 గంటల్లో నగదు జమ చేస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. బుధవారం చాట్రాయి మండలం పోలవరం గ్రామంలో రైతుల ధాన్యం కల్లాల్లోకి వెళ్లి రైతుల కష్ట నష్టాలను మంత్రి పార్థసారథి స్వయంగా తెలుసుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు చిత్రపటానికి ధన్యాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రైతుల నుండి ప్రతీ ఒక్క ధాన్యం గింజ కొనుగోలు చేస్తామని అన్నారు. తేమశాతము తక్కువచూపి మద్దతు ధర 17వందలు కంటే తక్కువ ధర రైతులకు చెల్లిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.దళారులు తేమ శాతం ఎక్కువచూపి ధర తక్కువ ఇస్తున్నారని పలువురు రైతులు మంత్రికి తెలియజేశారు.

వెంటనే మంత్రి సారథి జాయింట్ కలెక్టర్‌తో మాట్లాడి ధాన్యం కొనుగోలులో అవకతవకలు జరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు మద్దతు ధర వచ్చేలా పలు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతుల నుండి ధాన్యం కొన్న 48గంటల్లో నగదు జమ చేస్తున్న ప్రభుత్వం అన్నారు. కొంత మంది రైతులు ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే తమకు డబ్బులు బ్యాంకులో జమ అయ్యాయని తమ హర్షాన్ని వ్యక్తంచేశారు. రైతులు కొంత మంది తమ పొలానికి సంబంధించి పాస్ బాక్స్ రోడ్లు పలు సమస్యలు మంత్రి దృష్టికి తీసుకొని రాగా తక్షణమే తహశీల్దార్, జాయింట్ కలెక్టర్‌కు తక్షణమే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించిన మంత్రి దళారులకు అవకాశం లేకుండా ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.






# కాలుష్య రహిత నగరంగా ఏలూరు

**- ఎలక్ట్రిక్, సిఎన్ జి వాహనాలపై అవగాహన కలిగించి,వినియోగం పెంచాలి**

**- పెట్రోల్, డీజిల్ కల్తీలు లేకుండా చూడాలి : జిల్లా కలెక్టర్**

**ఏలూరు,మేజర్‌న్యూస్:**వాయుకాలుష్య నియంత్రించేందుకు ఎలక్ట్రిక్, సి. ఎన్ .జి. వాహనాల వినియోగంపై ప్రజలకు అవగాహన కలిగించి,వాటి వినియోగాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. నేషనల్ క్లియర్ ఎయిర్ ప్రోగ్రాం కింద కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో వాయుకాలుష్య నియంత్రణ అమలుపై ఏర్పాటైన జిల్లా స్థాయి కమిటీ సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి దేశంలోని వాయుకాలుష్యంకలిగిన నగరాలలో కాలుష్య నియంత్రణకు ప్రణాళికబద్ధముగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిందన్నారు. వాటిలో ఏలూరు నగరం ఒకటని, ఏలూరు వంటిచిన్నస్థాయి నగరంలో వాయు కాలుష్యం వ్యాపించడంపైమూలకారణాలు తెలుసుకుని,వాటిని నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కాలుష్యాలు ప్రజారోగ్యానికి ఏవిధంగా చేటుచేస్తాయన్న విషయం, కాలుష్య నియంత్రణకుఎలెక్ట్రిక్ వాహనాలు, సి.ఎన్.జి వాహనాల వినియోగంపై ప్రజలకు అవగాహన పెంచి,ఎలెక్ట్రిక్, సి.ఎన్.జి వాహనాల వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఏలూరు నగరంలో రహదారులు అంచులలో రోడ్ల నిర్మాణంలేనికారణంగా దుమ్ము, దూళికణాల ద్వారా వాయుకాలుష్యం వ్యాపిస్తున్నదని, దీనిని నివారించడానికి నగరంలోని రోడ్లు మార్జిన్లలో ఎండ్ టూ ఎండ్ వరకు రోడ్లు నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ నగరపాలక సంస్థ కమీషనర్‌ని ఆదేశించారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద వాహనాలు ఆగిన సమయంలో వాహనాల ఇంజిన్‌లు ఆపుచేయకుండా

- తరువాయి 2లో..

## ప్రభుత్వ వైద్యులు,స్పెషలిస్టులు

# రోగులలో నమ్మకాన్ని పెంపొందించుకోవాలి

**- నిరుపేదలకు ప్రభుత్వ హాస్పిటల్స్‌లో మంచి సర్వీసులు అందించాలి**

**- జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి**




**భీమవరం,మేజర్‌న్యూస్:**ఏఒక్కరు ప్రవేటు హాస్పిటల్‌కి వెళ్ళకుండా సమాజంలో నిరుపేదలు ఆర్థికంగా,సంతోషంగా జీవించాలని లక్ష్యంతో ప్రభుత్వ హాస్పిటల్స్ వైద్యులు, స్పెషలిస్టులు స్నేహపూరితమైన సేవలను అందించాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు,జిల్లాలోప్రభుత్వ హాస్పిటల్స్ సూపరింటెండెట్స్‌తో నిర్వహించిన సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లాలో ప్రభుత్వ హాస్పటల్స్ పనితీరు, భవన నిర్మాణాలు, సదరన్ సర్టిఫికెట్లు జారీ,ఎఫ్ఆర్‌యస్ అటెండెన్స్, తదితర 12 అంశాలపై మండలాలు వారీగా సమీక్షించి టార్గెట్స్ లోటు ఉన్న మండలాలుపై జిల్లా కలెక్టరు అసహనం వ్యక్తం చేస్తూ, వచ్చేనెలలో లక్ష్యాలు సంతృప్తిగాఉండాలని జిల్లా కలెక్టరు సూచించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో అప్పులుబారినపడి కుటుంబాలు ఆర్థికంగా కృంగిపోకుండా సమాజంలో నిరుపేదలు, మధ్య తరగతి కుటుంబాలు ఆర్థికంగా,సంతోషంగా జీవించాలని రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి ఎంతో ప్రాధాన్యతను ఇస్తుందన్నారు. వైద్యాధికారులు,స్పెషలిస్టులుప్రభుత్వ హాస్పిటల్స్‌లో రెండవ పూట ఉండుట

- తరువాయి 2లో..

## సిఎంచే ప్రశంసా పత్రం అందుకున్న లేస్ ట్రేడర్ నాగ తులసి రావు



**అమరావతి/నర్సాపురం,మేజర్‌న్యూస్ :** వందఏళ్లకు పైగా చరిత్ర కలిగిన నరసాపురం ప్రాంత లేసు అల్లికలకు కేంద్ర ప్రభుత్వం భౌగోళికగుర్తింపు నిచ్చింది. ఈ సందర్భంగా మండలంలోని రుస్తుం బాధ పంచాయతీ పరిధిలో వున్న ఇంటర్నేషనల్ లేసు ట్రేడ్ సెంటర్ సమన్వయకర్త కలవ కొలను నాగ తులసిరావుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశంసా పత్రం అందజేశారు. మంగళవారం రాత్రి అమరావతిలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ నర్సాపురంలో ఐఎల్‌టిసి ఏర్పాటుతో ఎంతోమంది మహిళలకు నైపుణ్య శిక్షణ నిచ్చి ఆర్థికంగా స్థిరపడేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నివేదికలు ఉన్నాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక డిజైన్లను తయారుచేసి వ్యాపారాన్ని మరింత విస్తృతం చేయాలని చంద్రబాబు సూచించినట్లు నాగతులసీరావు తెలిపారు. అల్లికలను తయారు చేయడంతో పాటుఎగుమతులను మరింత పెంచాలని చంద్రబాబు సూచించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పరంగా లేసు అల్లిక మహిళల ఆర్థిక పరిపుష్టికి, ఎగుమతులకు పూర్తి

- తరువాయి 2లో..

# మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలకు మధుర స్మృతులను మిగిల్చేలా ఏర్పాట్లు

## - విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ నాగరాణి దిశానిర్దేశం



**భీమవరం,మేజర్‌న్యూస్:** మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మధుర స్మృతులను మిగిల్చేలా ఒక పండుగ వాతావరణంలో నిర్వహించాలని విద్యాశాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. బుధవారం స్థానిక కలెక్టరేట్ మీకోసం సమావేశమందరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి డీఈవో, డిప్యూటీ డిఈఓలు, ఎంఈఓలుతో డిసెంబరు 7న నిర్వహించనున్న మెగా పేరెంట్ - టీచర్ సమావేశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదేశాలను, కార్యక్రమం షెడ్యూల్‌ను కలెక్టర్ వివరించారు. ఒక చక్కని జ్ఞాపకంలా మిగిలిపోయే విధంగాఈసమావేశాలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. దీనికోసం రేపటినుంచే పాఠశాలల వారీగా కార్యాచరణ ప్రణాళికను సిద్ధంచేసి ఎంఈఓలద్వారా జిల్లా విద్యాశాఖాధికారికి అందజేయాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కెజిబివిల్లో మొత్తం 1,375 పాఠశాలల్లో ఈ సమావేశాలను నిర్వహించాలన్నారు. విద్యార్థుల ప్రోగ్రెస్ రిపోర్టును వివరించడంతో పాటు, పాఠశాల అభివృద్ధికి సలహాలు, సూచనలను తీసుకోవాలని చెప్పారు. సమావేశం ఉదయం 9 గంటలకు మొదలై, మధ్యాహ్నం ఒంటి గంటకు చక్కని శుభదిన భోజనంతో ముగుస్తుందని, నిమిషాలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాల షెడ్యూల్‌ను వివరించారు. కార్యక్రమం అనంతరం ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేయాలని, డాక్యుమెంటేషన్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం.బినారాయణ,ఏపీసి శ్యాంసుందర్, సీఎంఓ చంద్రశేఖర్, డిప్యూటీ ఈవోలు, ఎంఈఓలు పాల్గొన్నారు.

# సిఎంతో వీడియో కాన్ఫరెన్స్‌కు విద్యార్థుల సన్నద్ధత



**భీమడోలు,మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం తొలిసారిగా మూడు నెలలకు ఒకసారి నిర్వహించే పేరెంట్, టీచర్ సమావేశం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిసెంబర్ 7వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన పాఠశాలకు చెందిన విద్యార్థులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దీనిలో భాగంగా నియోజకవర్గానికి ఐదు పాఠశాలల వంతున ఎంపిక చేశారు. ఇదే క్రమంలో భీమడోలు మండలం నుంచి పూళ్ళ, గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఎంపిక చేశారు. దీనిలో విద్యార్థుల ఆరోగ్య సమస్యలు, విద్యాబోధన ఇతర అంశాల గురించి ముఖ్యమంత్రి విద్యార్థులతో నేరుగా చర్చించనున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం గుండుగొలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ బాల సురక్ష కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ శ్రీ లక్ష్మి నిర్వహించారు. శిబిరాన్ని విద్యాధికారి భాస్కర్ కుమార్ సందర్శించి శిబిరం కొనసాగుతున్న తీరును పరిశీలించారు. మండల విద్యాధికారి పేరెంట్, టీచర్స్ సమావేశంలో ఇప్పటి కొరకు నిర్వహించిన రెండు పరీక్షల ఎస్ ఎ ఎంపి విషయాలపై చర్చ ఉంటుందన్నారు. . కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



## చింతలపూడి ఎత్తిపోతల భూ నిర్వాసిత రైతులకు అన్యాయం చేయవద్దు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులకు పాత అవార్డు ప్రకారం పరిహారం ఇస్తానని అధికారులు చెబుతున్నారని,అతితక్కువ పరిహారం ఇచ్చి భూనిర్వాసిత రైతులకు అన్యాయం చేయవద్దని ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం స్థానిక అన్నే భవనంలో జరిగిన సమావేశంలో చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితరైతుల సమస్యలపై ఆయన మాట్లాడారు. 2015,2016లలో అవార్డు ఇచ్చి ప్రభుత్వం వద్ద నిధులు లేవనే పేరుతో 9ఏళ్ల తర్వాత అదే పరిహారం ఇస్తామని చెప్పడంతగదన్నారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ ఉందని, ఎన్నికల కోడ్ అనంతరం చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసిత రైతులతో జిల్లా ఉన్నతాధికారులు మాట్లాడతామని న్యాయం చేస్తామని చెప్పి ప్రస్తుతం రైతులతో సమావేశాలు నిర్వహించి పాత అవార్డు ప్రకారమే పరిహారం ఇస్తామని చెప్పడం తగదన్నారు. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కర రావు అధ్యక్షత వహించగా పలువురు రైతులు పాల్గొన్నారు

# ఉద్దరాజు రామంకు ఘన నివాళులు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** పశ్చిమగోదావరి జిల్లాలో ప్రముఖ స్వాతంత్ర్యపోరాట యోధుడు, పార్లమెంటు సభ్యుడు, రైతు నేత, తొలితరం కమ్యూనిస్టు నాయకుడు ఉద్దరాజు రామంకి ఘనంగా నివాళులర్పించారు. బుధవారం స్థానిక పవరుపేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయం (బుద్ధరాజు రామం భవనం)లో ఉద్దరాజు రామం 30వ వర్ధంతి కార్యక్రమం ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.కిషోర్ అధ్యక్షతన జరిగింది. ముందుగా రామం గారి చిత్రపటానికి సిపిఎం జిల్లా కమిటి సభ్యులు గుడిపాటి నరసింహారావు పూలమాల వేసి, మిగిలిన సభ్యులు పూలు ఉంచి ఘనంగా నివాళులర్పించి జోహార్లు తెలిపారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడుతూ ఉద్దరాజు రామం 1911 అక్టోబరులో నర్సాపురం తాలూకా వాలమర్రులో పెద పద్మరాజు, బంగారమ్మ దంపతులకు జన్మించారని,1930 ఏప్రియల్లో రామంకి మాణిక్యాంబతో వివాహం జరిగిందని తెలిపారు. రాయకుదురులో ఉపాధ్యాయుడు బండారు కృష్ణమూర్తి దేశభక్తి ప్రబోధం రామంపై చెరగని ముద్రవేసిందని, వివాహం అయిన మూడవ రోజునే నర్సాపురం వద్ద గల మూలపర్రులో జరుగుతున్న ఉప్పు సత్యాగ్రహం ఉద్యమంలో చేరారన్నారు. స్వాతంత్రోద్యమంలో జైలు జీవితం గడిపారన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.ఎన్.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ సిపిఎం పార్టీని జిల్లాలో నిర్మించడంతో పాటు, బలపేతం చేయడంలో ఆయన కృషి గొప్పదన్నారు. ఆయన పార్లమెంట్ సభ్యునిగా జిల్లాలో గెలిచి పార్లమెంట్లో జిల్లా సమస్యలపై అప్పట్లో హిందీ, ఇంగీష్లు భాషల్లో అనర్గలంగా మాట్లాడిన ఘనత అయనదేనన్నారు.

ఏలూరులోని సిపిఎం జిల్లా కార్యాలయానికి ఉద్దరాజు రామం భవనంగా నామకరణ చేసుకున్నామన్న విషయాన్ని గుర్తు చేశారు.

# గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్‌చే వివిధ సంస్థలకు బియ్యం పంపిణీ

మొదటిపేజి తరువాయి

దుర్గాప్రసాద్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే జీవన సంధ్య వృద్ధాశ్రమ నిర్వాహకులు కేశవ్, అలాగే లార్డ్ ఆఫ్ లైవ్ చిల్డ్రన్ హెూమ్ నిర్వహకులు, నిడదవోలు కాలనీకి చెందిన నిత్యా అన్నదానం చేసే నిర్వాహకులు వాణికి చెన్నా త్రికళకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కాలుష్య రహిత నగరంగా ఏలూరు

మొదటిపేజి తరువాయి

ఆన్‌లో ఉంచడం,కొంతమంది వాహనాలకు సైలెన్సర్లు లేకుండా నడపడం కారణంగా కూడా కార్బన్ ఉద్గారాలు ఎక్కువగా విడుదల అయ్యివాయుకాలుష్యానికికారణాలు అవుతాయన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, డిఎస్పీ శ్రావణ్ కుమార్ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వరరావు,కన్సల్టెంట్ ఏ.కోమలి, సామజిక వన విభాగం జిల్లా అటవీ శాఖాధికారి సిహెచ్. సూర్యనారాయణ,జిల్లా పౌర సరఫరాల అధికారి ఆర్.సత్య నారాయణరాజు, జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యేశ్వరరావు,ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఏ.భాను ప్రతాప్,ఉప రవాణా కమీషనర్ షేక్ కరీం ,వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జి.శైలజ, రహదారులు భవనాల శాఖ ఈఈ కిషోర్ బాబూజీ, ప్రభృతులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్యులు,స్పెషలిస్టులు రోగులలో నమ్మకాన్ని పెంపొందించుకోవాలి

మొదటిపేజి తరువాయి

లేదనిపిర్యాదులు వస్తున్నాయని పనితీరు మార్చుకోవాలని అన్నారు. ఆకస్మిక తనిఖీలు చేస్తానని పిర్యాదులు నిజం అయితే శాఖా పరమైన చర్యలు తప్పవని అన్నారు. సదరన్ సర్టిఫికెట్లు జారీలో దివ్యాంగులకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన జారీ చేయాలన్నారు. పాలకొల్లు వందపడకల హాస్పిటల్ రహదారుల పనులు పూర్తిచేసి ఈనెలచివరినాటికి సిద్ధం చేయాలన్నారు. తాడేపల్లి గూడెం, భీమవరం నిర్మాణాలు వేగవంతం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టరు ఆదేశించారు. క్రింది సాయి సిబ్బంది నుండి వైద్యాధికారి వరకు ఎఫ్ ఆర్ యస్ అటెండెన్స్ ఖచ్చితంగా అమలు చేయాలన్నారు. హాస్పిటల్ అభివృద్ధి సంఘం నిధుల నుంచి హాస్పిటల్ కావలసిన ఎక్విప్మెంటు, వైద్య పరికరాలు కొనుగోలు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.డి. మహేశ్వరరావు, డిసిహెచ్ఎస్ అధికారిడా.పి. సూర్యనారాయణ, ఏపి మెడికల్ కార్పొరేషన్ డిఇ యం.శ్రీనివాస రెడ్డి,ప్రభుత్య హాస్పిటల్స్ సుపడెంట్లు, హౌస్ కీపింగు పిఆర్వో ఏ.కిరణ్ కుమార్, జిల్లా వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంచే ప్రశంసా పత్రం అందుకున్న లేస్ ట్రేడర్ నాగ తులసి రావు

మొదటిపేజి తరువాయి

సహకారం అందిస్తామని చంద్రబాబు తెలిపినట్లు నాగ తులసీ రావు తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ప్రపంచంలోని అనేక దేశాలకు నర్సాపురం లేసి అల్లికలు ఎగుమతి అవుతున్నాయని,ఇటీవల కాలంలో ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నప్పటికీ వ్యాపారాన్ని మరింత పెంచి మహిళలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేయాలని చంద్రబాబు తెలిపారని నాగతులసీ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖమంత్రి వి.సవిత, హ్యాండ్లూమ్ కమిషనర్ జి రేఖా రాణి,రాష్ట్ర ఇండస్ట్రీస్ కామర్స్ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# విద్యపై బాల, బాలికలకు,తల్లిదండ్రులకు అవగాహన



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి సింహాద్రి అప్పారావుపేట గ్రామంలో బుధవారం చైల్డ్ అడ్వకేసి ఫౌండేషన్ గ్రాఫ్ ఆధ్వర్యంలో విద్యా ప్రాముఖ్యతపై గ్రామంలో బడికి దూరంగా ఉన్న బాల,బాలికలకు వారి తల్లిదండ్రులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ శ్రీ మాట్లాడుతూ నిరక్షరాస్యత అనేది ముఖ్యంగా కుటుంబంలో ఆర్థిక పరిస్థితులు బాగోకపోవడం వలన బాల,బాలికల తల్లిదండ్రులు వారి పిల్లలను బడికి సక్రమంగా పంపించ కుండా, పనులకు పంపిస్తూ, వారి బాల్యాన్ని నాశనం చేస్తున్నారని, మనమంతా పేదరికం అయితే నిర్మూలించలేము కానీ, వాళ్లకు ప్రభుత్వం కొన్ని పథకాలు ప్రవేశపెట్టిందని,ఆ సదుపాయాలను వినియోగించు కుంటూ, బాలలను సక్రమంగా బడికి పంపే విధంగా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీ సభ్యురాలు నిర్మల కుమారి మాట్లాడుతూ బాలలు అంటే 18 సంవత్సరాల వయసు గల వారిని పనిలో పెట్టుకుంటేచట్టరీత్యా నేరమని, బాలలను చదివించకపోతే రాబోయే కాలంలో అనేక రకాలైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని,గ్రామంలో బాల కార్మికుల ఎవరైనా కనిపిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 కి తెలియజేయవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్యదర్శి, అంగన్వాడి వర్కర్స్, బాల,బాలికలు, గ్రామస్తులు, గ్రాఫ్ కోఆర్డినేటర్ స్వరూప రాణి, అసిస్టెంట్ కోఆర్డినేటర్ ప్రేమ కుమారి తదితరులుపాల్గొన్నారు.

## విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం పట్టణంలోని ఏపి పిపి ఎస్ ఆర్ ఇంగ్లీషు మీడియం పాఠశాల సెమినార్ నిర్వహించిన పట్టణ మహిళ పోలీసులు. గుడ్ టచ్,బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహనహాల్ నందు పాఠశాలలో 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థినీలకు పట్టణ మహిళా పోలీసులు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ప్రమాదకర సమయాల్లో బాలికలు,మహిళలు ఏ విధంగా వాటిని ఎదుర్కొనాలి,తమను తాము ఎలా రక్షించు కోవాలి అనే అంశాలపై మహిళా పోలీసులు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు వలన అనర్థాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఎస్ఐ ఉమా మహేశ్వరి,మహిళా కానిస్టేబుల్ భాగ్యలక్ష్మి, 6వ వార్డు మహిళా పోలీస్ లీలా, పాఠశాల హెడ్ మాస్టర్ విజయ కుమారి, 6వ వార్డు అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 23 వరకు రైతులకు రోజుకు రెండు విడతలుగా విద్యుత్ సరఫరా

**ఏలూరు,మేజర్ న్యూస్:** భీమడోలు – ఏలూరు ఫీడర్ ప్రస్తుతము వున్న 132కెవికండక్టర్ మార్పు చేయుట కారణముగా ఈ నెల 27వ తేదీ నుండి డిసెంబర్, 23వ తేదీ వరకు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులకు రోజు రెండు విడతలుగా విద్యుత్ సరఫరా చేయబడునని తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ ఏలూరు సర్కిల్ ఆపరేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. కనుక 132/33కెవి విద్యుత్ ఉపకేంద్రము, ఏలూరు పరిధిలోని విద్యుత్ ఉపకేంద్రములకు చెందిన వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు అందరు సహకరించ వలసిందిగా అంబేద్కర్ కోరారు.

## అన్యాక్రాంతం అయిన భూమిపై సమగ్ర విచారణ : దళిత సేన నాయకులు విజ్ఞప్తి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వరరావుని బుధవారం దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ , దళిత సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికాకొల్లు స్టాలిన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్క పాము చంటి కలిసారు అనంతరం రవి ప్రకాష్ మాట్లాడుతూ లింగపాలెం మండలం మఠం గూడెం గ్రామానికి చెందిన దాదిన బోయిన చంద్రశేఖర్ భూమి నీ అన్యాక్రాంతం చేసి ఏటా నాగమణి పేరుమీద తప్పుడు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఈ విషయమై లింగపాలెం మండల కార్యాలయ సిబ్బంది,ధర్మాజీగూడెం వీఆర్వో ప్రోత్బలం కూడా ఉందని వివరించారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి బాధితుడు చంద్రశేఖర్ న్యాయబద్ధంగా భూమి చెందేటట్లు చూడాలని రవిప్రకాష్ కోరివినతి పత్రాన్ని సమర్పించారు. అందుకు డిఆర్ఓ సమగ్ర విచారణ చేపిస్తామని హామీ ఇచ్చారు.

## నాటు సారా తయారీ కేంద్రాలపై పోలీసుల ఉక్కు పాదం



**కుక్కునూర్,మేజర్న్యూస్:** పోల వరం డిఎస్పీ ఎం వెంకటేశ్వ రరావు ఆదేశాల మేరకు కుక్కు నూరు సిఐ ఎం రమేష్ బాబు వారి సిబ్బందితో మండలంలో సీతారామ నగరం గ్రామ శివారులో కిన్నెరసాని నది ఒడ్డున నాటుసారా తయారీ స్థావరాలపై దాడి చేసి సుమారు 1200 లీటర్ల బెల్లం ఊట ను ధ్వంసం చేసినామని 20 లీటర్ల సార తయారీకి ఉపయోగించే అల్యూమినియం సామాన్లు, ప్లాస్టిక్ డ్రమ్ములను స్వాదీనపరు చుకున్నామని పచ్చని ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు అనారోగ్యం కలగజేసే నాటు సారా తయారు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, నాటు సారా తయారీ, అమ్మకం దారుల సమాచారాన్ని డయల్ 112 కు గాని ఇన్స్పెక్టర్ వారి ఫోన్ నెంబర్ 94407 96608కు సమాచారం అందజేయాలని తెలి పారు. వారిపై తగిన చర్యలు తీసుకుంటామని సమాచారం అంది ంచిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సర్కిల్ ఇన్స్పెక్టర్ రమేష్ బాబు ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు.

## క్షీరా రామంలో లక్ష దీపోత్సవం





**పాలకొల్లు, మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు లక్ష దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు, అనేకమంది మహిళ భక్తులు ఈ దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆలయం అంతా దీపాలను వెలిగించారు, మంత్రోచ్చారణలతో భక్తిని తో పూజించారు, మేళ తాళాలతో స్వామివారిని ధూప సేవతో ఆలయ కార్య నిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్, అన్నదాన ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని దర్శించిన అటవీ శాఖ అధికారి



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** పంచారామ క్షేత్రంలో ఒకటైన పాలకొల్లు శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామిని రాజమండ్రి డివిజనల్ అటివిశాఖ అధికారి కుటుంబ సమేతంగా స్వామివారిని బుధవారం దర్శించుకున్నారు, ఆలయ మర్యాదలతో కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాస్ నేతృత్వంలో అభిషేకాలు చేయించి స్వామివారి తీర్థప్రసాదం అందజేశారు.

## ధ్వంసం చేసిన మామిడి మొక్కలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్



**అగిరిపల్లి,మేజర్న్యూస్:** మండల పరిధి నెక్కలం గొల్లగూడెం గ్రామంలో గత కొద్ది రోజుల క్రితం వైఎస్ఆర్సిపి పార్టీ మండల నాయకులు మచ్చా హరిబాబుకు చెందిన సర్వే నెంబర్ (43/2), 2.91 ఎకరాల మామిడి తోటను వికాస్ విద్యా వనం పాఠశాలకు చెందిన పరిమి నందు కుమార్ మామిడి మొక్కలను జెసిబి సహాయంతో తీసి వేశారు. బుధవారం ఈ విషయంపై మాజీ శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు పీకి వేసిన మామిడి మొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ఇటువంటి చర్యలు సమర్థనీయం కాదని ఖండిం స్తూ, మామిడి మొక్కలు పీకిన వారిపై రెవెన్యూ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు పిన్నిబోయిన వీరబాబు,వైసీపీ సీనియర్ నాయకులు మచ్చ హరిబాబు, గ్రామ సర్పంచ్లు వేము రాజు, లింగవరపు రమేష్,డి శ్రీనివాసరావు,జాల భూషణం, కం దుల విక్రమ్, వైసీపీ నాయకులు దాసరి వెంకట రామారావు, హనుమ తురావు,వాకా శక్కేశ్వరావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 30న పెన్షన్లు పంపిణీ

## : ఆర్డీవో దాసిరాజు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** డిసెంబరు 1వ తేదీన ఇవ్వవలసిన పెన్షన్లను ఆరోజు ఆదివారం కావటంతో ఒకరోజు ముందుగానే అంటే ఈ నెల 30వ తేదీ శనివారం పంపిణీ చేయనున్నట్లు ఆర్డీవో దాసి రాజు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు డివిజన్లోని 12 మండలాలు, నర్సాపురం, పాలకొల్లు, తాడేపల్లి గూడెం, తణుకు మున్సిపాలిటీలలో పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు .డివిజన్లో 1,42,898 మందికి పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 6గంటలనుండి ప్రారంభించాలని, సాధ్యమైనంత వరకు మధ్యాహ్నంకి పూర్తిచేసేలాగా ఏర్పాట్లు చేసుకోవాలని ఆయన తెలిపారు. లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించాలని, పెన్షనర్ల నుండి ఎటువంటి ఫిర్యాదులు రాకుండాజాగ్రత్త వహించాలన్నారు.

సెక్రటేరియట్ సిబ్బంది, పెన్షన్లు పంపిణీలో పాల్గొంటారని, సంబంధిత పంచాయతీల కార్య దర్శులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షి ంచాలన్నారు. ప్రభుత్వ ఆదేశాలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు సిబ్బంది కృషి చేయాలని ఆర్డీవో ఆదేశించారు.

# విశ్వర్షి వాసిలి రచనలు ప్రశంసనీయం

– ప్రారంభోత్సవంలో నన్నయ వర్సిటీ ఉపకులపతి శ్రీనివాసరావు



పెనుగొండ,మేజర్ న్యూస్: స్థానిక ఎస్వికెపి అండ్ డాక్టర్ కె.ఎస్.రాజు ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అటానమస్‌లో అంతర్జాతీయ తెలుగు సదస్సు ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేశామని సభాధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైవి అప్పారావు తెలియజేశారు.ఈసదస్సులో ఆయన మాట్లాడుతూ కళాశాల అభివృద్ధి యాజమాన్యం కళాశాల పట్ల యాజమాన్య బాధ్యత సదస్సు ముఖ్య ఉద్దేశం వివరించారు.

కళాశాల అధ్యక్షులు తాడి నాగిరెడ్డి మాట్లాడుతూ సదస్సుకువిచ్చేసిన అతిథులకు ముఖ్యఅతిథులకు విశ్వవిద్యాలయం ఆచార్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.సదస్సు సంచాలకులు కళాశాల మాజీ తెలుగు విభాగాధిపతి డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహన్‌రావు సదస్సుముఖ్యఉద్దేశ్యం ముఖ్యవ్యక్తుల గుణశీలత, గొప్పతనం విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్‌తో పోల్చి వివరించారు. అనంతరం మానస హాస్పిటల్ రాజమండ్రి అధినేత డాక్టర్ కర్రి రామా రెడ్డి సదస్సు ముఖ్య వక్త రచన గొప్పతనం వ్యక్తి తత్పరత ఆయనకున్న భాషాభివృద్ధి సాహిత్యం. యోగా విశిష్టత నిజమైన యోగ,అనేక అంశాలు స్పష్టంగా వివరించారు. అనంతరం ఆదికవి నన్నయ యూనివర్సిటీ తెలుగు విభాగాధిపతి సదస్సు కన్వీనర్ వరప్రసాద్ సదస్సు విశేషాలను వివరిస్తూ సదస్సుకు విచ్చేసిన అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఆంధ్ర విశ్వ కళాపరిషత్ ఆచార్యులు వెంకటేశ్వర యోగి తమ కీలక ఉపన్యాసంలో ఈ సదస్సులో పాల్గొనడం ప్రసంగించడం అదృష్టంగా భావిస్తున్నానని విశ్వసి వాసిలి ఒక యోగి అని ఆయన సాహిత్యం ఒక అద్భుత ఆవిష్కరణని ఆయన గూర్చి వ్యాసం రాయటానికి ప్రయత్నించగా ఎక్కడ మొదలు పెట్టాలో తెలియక 56 ఆత్మ దర్శనాలు వ్రాశానని తెలియజేశారు.ఆయన సాహిత్యాన్ని శాస్త్రీయ పరిశోధన దిశగా ఉంచాలని కోరారు.

అనంతరం ఆయన విశ్వర్షి భారతి అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ముఖ్య వక్త విస్వర్షి వాసిలి వసంతరావు ప్రసంగిస్తూ విశ్వశిని నేనేనని విశ్వగీతను నేనేనని అను పలుకుతూ గోదావరి గలగలలు జీవనది అర్థరిన్నయ్య నివసించిన ప్రాంతంలో ఇంతటి అదృష్టం అని ఆనందం వ్యక్తం చేశారు ఆయన సాహిత్యం రచన గొప్పతనం అన్నీ వారి తల్లిదండ్రులకు వారి విద్యను అభ్యసించిన మద్రాసు విశ్వవిద్యాలయానికి చెందుతాయని వివరించారు. అనంతరం అధ్యాపకులు పేపర్ పత్రాలను సమర్పించారు.సదస్సులో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కలిదిండి రామచంద్ర రాజు,అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఫెంగల్ తుఫానుకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలు

– వ్యవసాయ శాఖ అధికారి గంగాధర్ సూచన



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ : రాబోవు తుపాను ప్రభావంతో రైతులు తమ పంటలను వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మేరకు పంటలు రక్షించుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.గంగాధర్ తెలిపారు. బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు సూచనలు చేశారు. వరి పంటను కోసి పొలంలో ఉండి ఉంటే పంటను వెంటనే సురక్షిత ప్రాంతానికి తరలించాలి. కోతకు సిద్ధంగా ఉన్న వరి పంట కోతను వాయిదా వేసుకోవాలి. తుఫాను ప్రభావం తగ్గే వరకు వరి పంటను కోయకూడదు. తుఫాను వల్ల కురిసే వర్షం పొలంలో నిలిచినట్లైతే నీటిని నిలువ పెట్టకుండా వెంటనే బయటకు పంపే ఏర్పాటు చేసుకోవాలి. వాలిన వరి పంటలో 4 – 5 దుబ్బులను కలిపి కట్ట కట్టుకుని నిలబెట్టుకోవాలి. వాలి, నానిన వరి కంకులలో గింజ మొలకెత్తకుండా 5శాతం ఉప్పు (లీటరు నీటికి 50 గ్రాముల రాయి ఉప్పు) ద్రావణాన్ని కంకుల పై చల్లుకోవాలి. ఇలా చేయడం ద్వారా పంటలను రక్షించు కోవచ్చు అని తెలిపారు. రైతులకువ్యవసాయ శాఖ అధికారులు అన్నివేళలా అందుబాటులో ఉంటారని సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు సేంద్రియ వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## కాపు వన సమారాధన కోసం విద్యార్థులకు ఆహ్వానం



నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : 1వ తేదీన మండలంలోని సీతారాంపురంలో నియోజకవర్గ స్థాయి కాపు వన సమారాధన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి హాజరు కావలసిందిగా నియోజకవర్గ కాపు కుటుంబాలను, పెద్దలను ఆహ్వానిస్తున్నారు.

దీనిలో భాగంగా బుధవారం స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాల,వైయన్ కళాశాల విద్యార్థు లను హాజరు కావలసిందిగా ఆహ్వానిం చారు. ఈ కార్యక్రమంలో కావలి నాని, పోలిశెట్టి మధుసూదన్ రావు,పులపర్తి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తరలింపు విషయమై రైతులు అప్రమత్తంగా ఉండాలి



భీమడోలు,మేజర్ న్యూస్: తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రాబోవు రెండు మూడు రోజుల్లో ధాన్యం తరలింపు విషయమై రైతులు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచన పాటించాలని భీమడోలు తహసిల్దార్ బి రమాదేవి, వ్యవసాయ అధికారి ఉషారాణి కోరారు. బుధ వారం వారు మండలంలో విస్తృతంగా పర్యటించారు. రైతులను కలిశారు. తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఇదేవిధంగా రైతు సేకరణ ఏజెన్సీగా పనిచేస్తున్న పూళ్ళ సొసైటీ పరిధిలో. కొనసాగుతున్న ధాన్యం సేకరణ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ, మండలంలో 6వేల మెట్రిక్ టన్నుల ఆరబెట్టిన ధాన్యం రైతు సేవా కేంద్రాలకు చేరవలసి ఉందన్నారు. ఇదేవిధంగా 3500 విస్తీర్ణంలో వరి కోతలకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ,నాణ్యత ప్రమాణాల మేరకు రవాణాకు సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని మిల్లులోకి తరలించే విషయమై. ఏజెన్సీలు, రైతు సేవా కేంద్రాల సిబ్బంది. రైతులను చైతన్య పరచాలని కోరారు. ఇదే నేపథ్యంలో ఆరబెట్టిన ధాన్యాన్ని బస్తాలలో భద్రపరిచి వానల నుంచి రక్షణ కోసం అవసరమైన టార్పాలిన్‌లను సిద్ధం చేసుకోవాలని కోరారు. వరి కోతలను వాయిదా వేసుకోవాలని సూచించారు. తేమశాతం ఎక్కువగా ఉన్న ధాన్యాన్ని తుఫాను నేపథ్యంలో తరలించేందుకు అవసరమైన సూచనలు ప్రభుత్వం నుంచి రావాల్సి ఉందని తెలిపారు. కార్యక్రమంలో రైతు సేవా కేంద్రం సిబ్బంది, రెవెన్యూ అధికారులు, ఏజెన్సీల సిబ్బంది పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు చెక్కులు అందజేత



కైకలూరు, మేజర్ న్యూస్, స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ట్రావెల్స్ బంగ్లా వద్ద ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైనా చెక్కులను లబ్ధిదారులకు బుధవారం శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్,ఎన్‌డిఎ కూటమి నాయకులు అందిం చారు. లబ్ధిదారులు మండవల్లి మండలం గన్నవరం గ్రామానికి సంబంధించి గుబిలి నాగ వెంకట వీరాంజనేయులుకి రూ. 60,858 గుబిలి నాగమణికి రూ. 35,028 అలాగే కైకలూరు మండలం ఆలపాడు గ్రామానికి సంబంధించి మందా రూప వెంకట నాగ పావనికి రూ. 5,78,148 అందజేశారు.

## మీనవల్లూరు గ్రామంలో ఎక్సైజ్ అధికారులు దాడులు



పెంటపాడు ,మేజర్ న్యూస్: పెంటపాడు మండలం మీనవల్లూరు గ్రామంలో బెల్టు షాపు నిర్వహిస్తునారని అని సమాచారం మేరకు ఎక్సైజ్ సీఐ కళ్యాణ్ చక్రవర్తి ఆదేశాలు తో ఎస్ ఐ లు మురళి మోహన్,దొరబాబు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో అక్రమ మద్యం అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద 12 మద్యం సీసాలు ను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళి మోహన్ తెలిపారు.

## కేంద్ర మంత్రిని పరామర్శించిన టీడీపీ నేత రాంబాబు



పాలకోడేరు, మేజర్ న్యూస్. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ ను గొల్లలకోడేరు తెలుగుదేశం పార్టీ కి చెందిన బీసీ నాయకుడు కామన రాంబాబు బుధవారం పరామర్శించారు. ఆయన మంత్రి స్వగృహానికి వెళ్ళి ఇటీవల చనిపోయిన ఆయన తండ్రి భూపతిరాజు సూర్యనా రాయణ చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు.

## చైర్మన్ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న విప్ నాయకర్ విజయవాడ



నర్సాపురం,మేజర్‌న్యూస్ :విజయవాడలో అగ్నికుల క్షత్రియ సంక్షేమ అభివృద్ధి చైర్మన్ గా చిలకలపూడి పాపారావు బుధవారం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వవిప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పాల్గొని మాట్లా డారు. నర్సాపురం ప్రాంతానికి చెందిన జనసేన, తెలుగుదేశం, బిజెపికూటమి నాయకులు కార్యకర్తలు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మంచి విద్యను అందించి ప్రయోజకులను చేయాలి



**– జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లకు జిల్లా కలెక్టర్ సూచన**

**భీమవరం,మేజర్ న్యూస్:** స్థానిక కలెక్టరేట్ వశిష్ట సమావేశ మందిరం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బుధవారం ప్రభుత్వ,ఎయిడెడ్ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్‌తో ఇంటర్మీడియట్ ఫలితాలు, తదితర అంశాలపై సమీక్షించారు.ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ పిల్లలభవిష్యత్తును నిర్దేశించే ఇంటర్మీడియట్ విద్యను అత్యంత నాణ్యతగా అందించాలన్నారు.ఇంటర్మీడియట్ అనంతరం ఏయే కోర్సులను అభ్యసిస్తే, ఏఏ ప్రయోజనాలు ఉంటాయో ఇంటర్మీడియట్ నుండేదిశానిర్దేశం చేయాలన్నారు. పదో తరగతి పాస్ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రోత్సహించి ఇంటర్మీడియట్ విద్యకు ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో చేరికలను పెంచేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఒక ప్రత్యేక గుర్తింపు వచ్చేలా విద్యను అందించినప్పుడే పేద, మధ్యతరగతి వర్గాలకు ఆర్థికంగా న్యాయం చేసిన వారు అవుతారని, దీనికి అధ్యాపకులు మంచి విద్యను అందించడం ద్వారానే గుర్తింపుకు కృషి చేయాలి అన్నారు. తల్లి లేదా తండ్రి విదేశాలలో పనుల కోసం వెళ్లి విద్యార్థులను సంరక్షకుల వద్ద ఉంచిన వారిని గుర్తించి కళాశాలలో చేర్పించి విద్యను అభ్యసించడానికి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, రెండు ఎయిడెడ్ కళాశాలలు ఉన్నాయి అని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఎ.నాగేశ్వరరావు,జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# మొగల్తూరులో న్యాయ అవగాహన సదస్సు



మొగల్తూరు,మేజర్‌న్యూస్: బాల్య వివాహ రహిత భారతదేశం ఉండాలనే ఉద్దేశంతో ఉన్నత న్యాయస్థానాల ఆదేశాల మేరకు నర్సాపురంన్యాయసేవాదికార సంస్థ మొగల్తూరు గ్రామందయాళ్ దాస్‌పేటలో న్యాయఅవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది టి.సంతోష్ కుమారి పాల్గొని మాట్లాడుతూ బాల్య వివాహం చేయడం అతి పెద్ద నేరం,బాల్య వివాహం చేస్తున్న తల్లిదండ్రులకు,ప్రోత్సహించే వారికి చట్టపరమైన శిక్ష కు గురవుతారని, సోషల్ మీడియా ప్రభావం బాల్య వివాహాలపై చాలాఉంది కాబట్టి తల్లిదండ్రులు తమ పిల్లలను గమనిస్తూ ఉండాలన్నారు.విద్య, క్రీడల పట్ల ఆసక్తి కలిగేలా వారిని ఆకర్షితులు గా చేయాలన్నారు.

మైనర్ బాలలకు టూ వీలర్ బైక్స్ ఇవ్వకూడదని,నాల్సా చిల్డ్ ఫ్రెండ్లీ లీగల్ సర్వీసెస్ స్కీమ్ 2024 ద్వారా బాల కార్మికులు, బాల్య వివాహాలు నిర్మూలించడానికి ప్రత్యేకంగా ఏర్పాటుచేసినట్లు తెలిపారు.అనంతరంబాల్య వివాహాలను ప్రోత్సహించను,బాల్య వివాహాలు చేస్తున్నట్లు దృష్టిలోకి వచ్చినా టోల్ ఫ్రీ నంబర్ 112, 1098 కి తప్పకుండా తెలిపుతానని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ప్యానల్ లాయర్ కె.శిరీష,పారా లీగల్ వాలంటీర్ డి.వర లక్ష్మి, మహిళా పోలీస్ సుధారాణి, అంగన్వాడీ టీచర్స్, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# రైతులు అప్రమత్తంగా వుండాలి : ఏవో చెన్నారావు



అగిరిపల్లి,మేజర్ న్యూస్: తుఫాను హెచ్చరికల నేపథ్యంలో మండలంలో రైతులు ఎవ్వరూ మరో మూడు రోజులపాటు వరికోతలు కోయవద్దని బుధవారం మండల వ్యవసాయాధికారి పలగాని చెన్నారావు తెలిపారు.మండల కేంద్రంమైన అగిరిపల్లి గ్రామ శివారు వరి పంట పొలాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించారు.

ఈ సందర్భంగా ఏ వో మాట్లాడుతూ రైతులందరూ అప్రమత్తం గా ఉండి,ఇప్పటికే వరి కోత కోసి పనల మీద ఉన్నవాటిని కుప్పలు వేయాలని, పంట నూర్చిన వారు రైతుసేవా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా, రైతులు తమ ధాన్యాన్ని మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు అన్ని వేళలా అందుబాటులో వుంటాయని,క్షేత్ర స్థాయిలో పర్యటించిన వ్యవసాయాధికారి తుఫాను హెచ్చరికలతో రైతులందరూ అప్రమత్తంగా వుండాలని, రైతులకు ధాన్యం నిలువ పద్ధతులపై అవగాహన కల్పించారు. వారి పంట కోసిన రైతులు పొలంలోనే కుప్పలు వేసి, వర్షపు నీరు చేరకుండా చుట్టూ కందకాలు తీయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు (విఏఏ) వెంకటలక్ష్మి, సతీష్ పాల్గొన్నారు.

# భూములకు హద్దులు వేసి అన్యాక్రాంతం కాకుండా చూడండి

**– అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** పోలవరం నిర్వాసితులకు కేటాయించిన భూములకు హద్దులువేసి భూములు అన్యాక్రాంతం కాకుండా నిర్వాసితులకు అందించాలని శాసనసభ్యులు చిర్రి బాలరాజు రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం బర్రింకలపాడులోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లో వేలాది ఎకరాల భూమిని నిర్వాసితులకు ఇచ్చిన అధికారులు వారికి హద్దులు వేయలేదని అన్నారు. దీంతో ఎవరి భూమి ఎవరిదో తెలియక ఇప్పటికీ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీనిని ఆసరాగా తీసుకుని కొందరు దళారులు నిర్వాసితులవద్ద గుత్తగా తక్కువ కౌలు ఇచ్చి సాగు చేస్తూ నిర్వాసితులను మోసం చేస్తున్నారని అన్నారు. రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చిన వారికి హద్దులు నిర్ణయంచివారి పేరుతో భూమిని అందించాలని అన్నారు.

పోలవరం ప్రాజెక్టు కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు చిత్తశుద్ధితోసేవలు అందించాలని కానిపక్షంలో రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్వాసితుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించామని అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయడుకు వినతిపత్రం అందించానని సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

అలాగే ఎన్‌డిఏ కూటమిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజల సమస్యలు పరిష్కరానికి నిరంతరం కృషి చేస్తున్నట్లు చెప్పారు. రానున్న రోజుల్లో నిర్వాసితులకు మంచి రోజులు వస్తున్నాయని అన్నారు.

# 1వ క్షత్రియ కళ్యాణ మండపంలో మెగా వైద్య శిబిరం



పాలకొల్లు,మేజర్ న్యూస్: 1వ తేదీ ఆదివారం పాలకొల్లు క్షత్రియ సంక్షేమ పరిషత్ కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కాస్మో స్పోర్ట్స్ కాంప్లెక్స్ అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజు, ఉపాధ్యక్షుడు రుద్రరాజు సత్యనారాయణ రాజు తెలిపారు. కాస్మోతో పాటు క్షత్రియ సంక్షేమ పరిషత్ వారి సౌజన్యంతో శిబిరం నిర్వహిస్తున్నట్లు, ఈ క్యాంపులో మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నట్లు చెప్పారు. శిబిరాన్ని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రారంభిస్తారని, జిల్లా ఎస్పీ సల్మాన్ నయీం అస్మీ, డిఎస్పి డా శ్రీ వేద పాల్గొంటారని చెప్పారు. శిబిరంలో న్యూరాలజీ, డెర్మటాలజీ, ఆర్థోపెడిక్, యూరాలజీ లకు సంబంధించిన సీనియర్ వైద్యులు పాల్గొంటారని ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ప్రజలను కోరారు.శిబిరంకు వచ్చే వారికోసం తిల్లపూడి, లంకలకోడేరు, పోడూరు, దొడ్డి పట్లల నుంచి 5 బస్ లు ఏర్పాటు చేసినట్లు, ఉదయం టిఫిన్ ,మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిబిరంలో విజయవాడ మణిపాల్ ఆసుపత్రి మొబైల్ వ్యాన్‌లో క్యాన్సర్ పరీక్షలు చేస్తారని చెప్పారు. ఇంకా రుద్రరాజు సత్యనారాయణ రాజు,చేకూరి సూర్య నారాయణ రాజు,డా కెఎస్పిఎన్ వర్మ,కెవి సీతారామరాజు, డిటిడిసి బాబు పాల్గొన్నారు.

## తుఫాను హెచ్చరికతో భయపడుతున్న రైతులు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** రైతాంగం చేతుకొచ్చిన పంట దక్కుతుందో లేదోనని భయపడుతున్నారు, ఇప్పటికే కొన్నిచోట్ల ముందు ఉడ్చిన వరిచేలు మసూళ్లు జరిగిన దాన్యం కల్లాలపైనే ఉండడంతో, అధికారులు హెచ్చరికలు జారీ చేస్తున్న తరుణంలో భారీ తుఫాను కావడంతో వరి కంకులు రాలిపోయే అవకాశం ఉండడంతో ఏం చేయాలో తెలీక దిక్కుతోచడం లేదని ఆవేదన చెందుతున్నారు, ప్రతి సంవత్సరం చేతికొచ్చిన పంట అందకుండా ఏదో ఒక విపత్తు వస్తుందని, దీనివల్ల సన్నకారు రైతాంగం ఆర్థికంగా చితికి పోతున్నారని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు రైతులు కోరుతున్నారు, రైస్ మిల్లర్లు నిమ్మున్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు,

## సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : కమీషనర్



**నర్సాపురం,మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యం ఇస్తామని మున్సిపల్ కమీషనర్ యం అంజయ్య తెలిపారు. బుధవారం పలు వార్డులలో తెల్లవారుజామున నుండి నెలకొన్న మంచి నీటి సమస్య డ్రైనేజి, పలు సమస్యలను ప్రజలు,నుండి తెలుసుకుంటూ వార్డులో పర్యటించారు. ఈకార్యక్రమంలో సానిటరి ఇంస్పెక్టర్ వేంద్ర ప్రసాద్.సానిటరి మేస్త్రి కిషోర్.నరేష్. సచివాలయ సిబంది పాల్గొన్నారు.

# రాజ్యాంగం స్వేచ్ఛ రక్షణ పౌరుల హక్కు



కలిదిండి,మేజర్ న్యూస్, భారత రాజ్యాగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని రాష్ట్ర అగ్ని కుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డవలప్ మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం మట్టగుంట గ్రామంలో రాజ్యాంగ దినోత్సవ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి తదానంతరం అంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నేతృత్వంలోని రాజ్యాంగ నిర్మాణ కమిటీ ప్రపంచంలోని వివిధ దేశాలు రాజ్యాంగాల్ని పరిశీలించి భారతదేశ రాజ్యాంగాన్ని రూపొందించడానికి మూడు సంవత్సరాల సమయం పట్టిందని తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా పౌరుల హక్కులు, స్వేచ్ఛను రక్షించడం రాజ్యాంగ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బళ్లా రాజు. తెలుగుదేశం పార్టీ నాయకులు అంద్రాజు దుర్గారావు.కోకా తాతయ్య.దున్నా సత్యనారాయణ. మందపాటి పెంటయ్య.గరికముక్కల అమ్మిరాజు. చాబత్తుల బెనర్జీ. గొల్ల ఆదాము.పంచాయతీ కార్యదర్శి గంగా శంకర్. ఇంజనీరింగ్ అసిస్టెంట్ హేమంత్. గ్రామ మత్స్య శాఖ సహాయకులు వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## పశుగ్రాసం కొరతను అధిగమించేందుకు రైతుల పాట్లు



పాలకోడేరు,మేజర్ న్యూస్ ఆధునిక యంత్రాల రాకతో రైతులు పశుగ్రాసం కొరతను ఎదుర్కొంటున్నారు.ఒక వైపు వరికోతయంత్రాల వల్ల వరి రైతులకు కాలం,ఖర్చులు కలిసి వస్తున్నప్పటికీ ,గడ్డిని ముక్కలు ముక్కలు గా చేయడం వల్ల పశువులకు గ్రాసం కొరత ఏర్పడింది. దాంతో పశు గ్రాసం కొరతను అధిగా మించేందుకు పాలకోడేరు మండలం లోని పలు గ్రామాల రైతులు ఓల్డ్ ఈజ్ గోల్డ్ అన్నట్లుగా. ఖర్చు ఎక్కువైనా పాత పద్ధతినే అనుసరించేందుకు మొగ్గు చూపుతున్నారు. కూలీలను పెట్టి కోత కోయిస్తూ, పశు గ్రాసాన్ని కాపాడుతున్నారు.

## కేంద్ర మంత్రిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే బండారు



**నర్సాపురం,మేజర్ న్యూస్:** కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ తండ్రి భూపతిరాజు సూర్యనారాయణ రాజు ఇటీవల మృతి చెందారు. బుధవారం ఆయన స్వగృహంలో శ్రీనివాస్వర్మను వారి కుటుంబ సభ్యులను నరసాపురం ప్రభుత్వ ఆసుపత్రి మాజీ చైర్మన్ బండారు రాజా పటేల్ నాయుడు తెలుగుదేశం కుటుంబ సభ్యులతో కలిసి పరామర్శించారు. ఆయన వెంట కొండేటి శ్రీను,పులపర్తి దత్తు,బెజవాడ రమేష్,కోటిపల్లి బుజ్జి,మేళం రామ్ పవన్ కుమార్,పులపర్తి ప్రతాప్, నడిపూడి కృష్ణ పులపర్తి శ్రీధర్, హనుమంత్ తదితరులు ఉన్నారు.

## శరవేగంగా షష్టి ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు





**ముదినేపల్లి,మేజర్న్యూస్ :** ముదినేపల్లి మండలం సింగరాయపాలెం-చేవూరు పాలెం సెంటర్లో వేంచేసియున్న శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారి దేవస్థానం షష్టి ఉత్సవాల ఏర్పాట్లు శరవేగంగా జరుగుతున్నాయి. డిసెంబర్ 6 నుండి 18 వరకు నిర్వహించే షష్టి ఉత్సవాలకు ఆలయ ప్రాంగణములో వచ్చే భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లబార్కేట్లు,కళ్యాణ మండపం, కొలను వద్ద భారీ ఆర్చ్, మిరుమిట్లు గొలిపే విద్యుత్ దీపాలం కరణతో స్వాగత ద్వారాలు,షెడ్లు,వైద్యశిబిరాలు , తాగునీటి సౌకర్యం, అగ్నిమాపకశాఖ,పారిశుధ్యపరిరక్షణ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహణకు ఏర్పాట్లను ఆలయ సహాయ కమిషనర్ రుద్రరాజు గంగాశ్రీదేవి , సిబ్బందితో కలిసి పర్యవేక్షిస్తున్నారు.

## చాఫ్ కట్టర్ను ప్రారంభించిన డా.గోవిందరాజులు



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** వెంకటరామన్నగూడెంలో డాక్టర్ వై ఎస్ ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం పశు గ్రాసం కోసే చాఫ్ కట్టర్ను విస్తరణ సంచాలకులు డాక్టర్ గోవిందరాజులు ప్రారంభించారు. పశువులకు సమతుల ఆహారం అందించడం, పశుపాకల శుభ్రత, ఆహారంలో పచ్చిగడ్డి ప్రధానమైన భాగం. పచ్చిగడ్డిలో పశువులకు అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి.పచ్చిగడ్డిని సమర్థవంతంగా నిర్వహించడం ద్వారా పశువుల ఆరోగ్యం, పాల ఉత్పత్తి,మాంసం ఉత్పత్తిని పెంచుకోవచ్చు. చాఫ్ కట్టర్ ప్రాముఖ్యత పచ్చిగడ్డిని సమర్థవంతంగా వేరుచేసి, చిన్న ముక్కలుగా చేయడానికి చాఫ్ కట్టర్ ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇ కరుణశ్రీ,ప్రిన్సిపల్ సైంటిస్ట్ కృషి విజ్ఞాన కేంద్రం,డాక్టర్ దేవీవరప్రసాద్ రెడ్డి, శాస్త్రవేత్త, డాక్టర్ రేఖ సైంటిస్ట్ డాక్టర్ మహేష్ వెటర్నరీ డాక్టర్ పలువురు పాల్గొన్నారు

## 29న కవ్వగుంట సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**పెదవేగి,మేజర్ న్యూస్:** పెదవేగి మండలం, సెక్షన్ పరిధిలో 33/11కెవి కవ్వగుంట సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి ఫీడర్లు ట్రీ కట్టింగ్,లైన్ల మరమత్తులు నిమిత్తము 29వ తేదీ శుక్రవారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడునని తూర్పు ప్రాంత విద్యుత్ సంస్థ ఏలూరు సర్కిల్ ఆపరేషన్ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీని కారణంగా. ఆ సబ్ స్టేషన్ పరిధిలో గల కవ్వగుంట ,వెంకట కృష్ణాపురం, వంగూరు లక్ష్మీపురం, గార్లమడుగు, జగన్నాథ పురం పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని, వినియోగదారులు గమనించి సహకరించవలసినదిగా అంబేద్కర్ కోరారు.

## బాల్య వివాహాల రహిత మండలంగా మార్చాలి



**మండవల్లి,మేజర్న్యూస్ :** మండవల్లి మండలాన్ని బాల్య వివాహాల రహిత మండలంగా మార్చాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ ,సీనియర్ సివిల్ జడ్జి వి.వి.ఎన్.వి. లక్ష్మి అన్నారు.ఏపీ స్టేట్ లీగల్ సర్వీసెస్ ఆదేశాలు మేరకు బుధవారం బాల్య వివాహాల వ్యతిరేక చట్టాలపై అవగాహన సదస్సు మండవల్లి వెలుగు కార్యాలయం నందు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆమె పలు చట్టాలపై మహిళలకు అవగాహన కల్పించారు.అనంతరం బాల్యవివాహాల వ్యతిరేకంగా సంబంధిత శాఖల అధికారులు , కార్యక్రమానికి హాజరైన సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు.ప్యానల్ లాయర్స్ పి.పవన్ కాంత్, పి. ప్రసన్న కుమార్, డి. శివ ప్రసాద్, సూపర్వైజర్ లక్ష్మీ ప్రసన్న, హెడ్ కానిస్టేబుల్ కె.కృష్ణంరాజు,అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్, డ్వాక్రా మహిళలు, మండల లీగల్ ,సర్వీస్ కమిటీ సభ్యులు పి.ఎల్.వి.లు. తదితరులు పాల్గొన్నారు.

## ఆలయంలో కార్తీక వనసమారాధనలో ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్





**ముదినేపల్లి,మేజర్న్యూస్ :** ముదినేపల్లి మండలం గురజ గ్రామంలో వేంచేసియున్న శ్రీ గంగా పార్వతి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో కార్తీక వనసమారాధన నిర్వహించారు. ఆలయ సిబ్బంది, అర్చకులు, ఈవో సింగనపల్లి శ్రీనివాసరావు , ఎన్డిఏ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ను సాదరంగా ఆహ్వానించారు. ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కార్తీక వనసమారాధన ప్రారంభించి భక్తులకు ఆహారం వడ్డన చేశారు. ఈ కార్తీక వనసమారాధనలో నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ,మాజీ సర్పంచ్ కామినేని వెంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగురైతు ఉపాధ్యక్షులు చలసాని జగన్మోహన్రావు , ఏలూరుజిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , బొర్రా చలమయ్య , కొత్తూరు శ్రీరామచంద్ర విఠల్ ,అడుసుమిల్లి రాము,మేడిశెట్టి కొండ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనులు ఐక్యంగా ఉండి హక్కుల కోసం ఉద్యమించాలి






**ఏలూరు,మేజర్ న్యూస్ :** బహుజన సేన ఏర్పడిన గత సంవత్సర కాలంగా చేసిన సేవలను పలువురు కొనియాడారు.ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్ జై భీమ్ నినాదంతో తన ప్రసంగాన్ని ప్రారంభించి సభలో ఉత్సాహంగా మాట్లాడుతూ బహుజనులు హక్కుల కోసం పోరాటం చేస్తున్న బహుజన సేనకు తన అభినందనలు అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ కాపులు అందరూ కలిసి రానున్న రోజుల్లో బలమైన శక్తిగా ముందుకు వెళ్లాలని ఆప్రయాణంలో తన సహకారం ఉంటుందని ఐక్యమత్యమే మహాబలమనిఅన్నారు,మాజీ ఇడా చైర్మన్ బొద్దాని శ్రీనివాస్ మాట్లాడుతూ మత్తే బాబితనకు చిన్నతనం నుండి తెలుసని పేద ప్రజలందరూ బావుండాలని ఆకాంక్షించే వ్యక్తి అని అన్నారు. దెందులూరు జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు మాట్లాడుతూ జై భీమ్ అనే పదం ప్రతి ఒక్కరూ ఒక నినాదంగా కాకుండా ఆత్మగౌరవంతో జీవించేలా బాబాసాహెబ్ అంబేద్కర్ పలికిన పదమని,ప్రస్తుతం రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉందని దాన్ని కాపాడుకోవాల్సిన అవసరం బహుజనులపై ఉందని అన్నారు,బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు మత్తే బాబీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ కాపులు తలెత్తుకుని జీవించేలా ఆర్థిక సామాజిక సాంస్కృతిక క్రీడా పరంగా ఉన్నతంగా ఎదగాలని గత సంవత్సర కాలంగా ఎంతో మందికి బహుజనసేన అండగా నిలిచిందనిఅన్నారు.

ఏలూరు జనసేన నాయకులు నారా శేషు బహుజన సేన చేస్తున్న సేవలు అద్భుతమైన వని,కష్టం ఉన్న ప్రతి చోట బహుజన సేన ఉంటుందని, తనకి మత్తే బాబి మీద ఆ నమ్మకం ఉందని అన్నారు చింతలపూడి జనసేన నాయకులకు తూము విజయ్ కుమార్ బహుజన సేన సంఘం ద్వారా చింతలపూడి ప్రజలకు జరిగాయని మత్తే బాబి మరింత ఎత్తుకు ఎదిగి తన సహాయ సహకారాలు బహుజన ప్రజలకు అందించాలని కోరారు,సంఘ న్యాయ సలహా దారులు గంటా రాజశేఖర్, గౌతమ్ బుద్ధ ప్రచార ట్రస్ట్ చైర్మన్ మంచెల్ల ఇస్సాకు,ఐక్య సమైక్య క్రైస్తవ సంఘ నాయకులు జి.పి అబ్రహం,కైలే జోసెఫ్,జై భీమ్ ఆర్మీ వ్యవస్థాపక అధ్యక్షులు గొల్ల నరేష్,సీనియర్ దళిత నాయకులు గొల్ల కిరణ్,దళిత ప్రజా సమితి అధ్యక్షులు కాపుదాసి రవికుమార్, మాల సేన అధ్యక్షులు ఎరికిపాటి విజయకుమార్,బహుజన సేన నాయకులు,పెద్ద సంఖ్యలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాపు ప్రతినిధులు పాల్గొని మాట్లాడి ప్రథమ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

**– 1098కి ఫోన్‌కు ఫిర్యాదు చేస్తే తగిన చర్యలు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** బాల్య వివాహాలు చట్టరీత్య నేరమని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. బాల్య వివాహాలకు నియంత్రణకు సంబంధించిన దేశవ్యాప్త కంప్లైంట్ పోర్టల్ ను బుధవారం ఆన్లైన్ ద్వారా కేంద్ర మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి ఆన్లైన్ ద్వారా పోర్టల్ ను ప్రారంభించి అన్ని రాష్ట్రాల నుంచి కూడా బాల్యవివాహాలకు గురికాకుండా రక్షింపబడిన బాలికల తో కేంద్ర మంత్రి ఇంటరాక్ట్ ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా గత సంవత్సరంలో బాల్య వివాహం నిలుపుదల చేసి చదువు కొనసాగిస్తున్న ఏలూరు జిల్లా పెదవేగి మండలం కొప్పాక గ్రామంనకు చెందిన మజ్జి రమ్య అను బాలిక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున మాట్లాడి తనని తాను బాల్య వివాహం నుంచి ఎలా రక్షింపబడింది తను భవిష్యత్తులో ఏం అవ్వాలనుకుంటుంది వివరించడం జరిగింది. అనంతరం తనని కలిసిన కుమారి మజ్జి రమ్యను జిల్లా కలెక్టర్ వేట్రి సెల్వి అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి కుటుంబా ఆర్థిక



పరిస్థితులు రీత్యాగాని వేరువేరు కారణాలతో బాల్యవివాహాల సమస్యను ఎదుర్కొంటున్న బాలికలు ఎవరైనా కూడా ధైర్యంగా ముందుకు వచ్చి తమను తాము రక్షించుకోవటానికి 1098 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమాచారం ఇస్తే వెంటనే రక్షించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మావతి పెదపాడు ఐసిడిఎస్ సిడిపిఓ విజయలక్ష్మి డిసిపిఓ సూర్యచక్ర వేణి తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల రహిత జిల్లాగా ఏలూరు : జిల్లా కలెక్టర్



ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లాస్థాయి నుంచి మండల, గ్రామస్థాయి వరకు ప్రతి స్థాయిలోను కిషోరి వికాసం-2.0 స్థాయిలో శిక్షకుల శిక్షణా కార్యక్రమం ద్వార అవగాహన పెంచుకొని పకడ్బందీగా చట్టాలను అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వెల్లడించారు. బుధవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కిషోరి వికాసం-2.0 జిల్లాస్థాయి శిక్షకుల శిక్షణా కార్యక్రమం జిల్లా ఐసిడిఎస్ పిడి కె. పద్మవతి అధ్యక్షతన జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జ్యోతి ప్రజ్వలనచేసి ప్రారంభించారు. అనంతరం బాల్యవివాహాల వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులు, శిక్షణా కార్యక్రమానికి హాజరైన శిక్షణ సిబ్బంది ప్రతిజ్ఞ చేశారు. తదుపరి కిషోరి వికాసం-2.0 కిషోరి బాలికా స్వేచ్ఛా సంపూర్ణ సాధికారిత కోసం ఏలూరు జిల్లాకు సంబంధించిన గోడ పత్రికను కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో మహిళా అభివృద్ధి మరియు శిశుసంక్షేమ శాఖ అధికారులు కిషోరి వికాసం శిక్షకుల శిక్షణా కార్యక్రమం ద్వారా జిల్లాస్థాయి శిక్షణ అందించడానికి నియమించిన టీమ్ సభ్యులు ఈ శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకొని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి తద్వారా మండల,గ్రామస్థాయి సభ్యులకు శిక్షణ ఇచ్చి కిషోర్ వికాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాల్లో అంగన్వాడీ వర్కర్లు, సూపర్ వైజర్లు, పాఠశాల ఉపాధ్యాయులు బాల్యవివాహాల జరిగే సమాచారాన్ని సంబంధిత అధికారులకు,టోల్ ఫ్రీ నెం.1098కు చేరవేయాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ ఎస్పీ సూర్యచంద్ర రావు,ఆంధ్రప్రదేశ్ బాలహక్కుల కమీషన్ సభ్యులు రాజేంద్రప్రసాద్, డిఇఓ వెంకటలక్ష్మమ్మ, డిఆర్డిఏ పిడి ఆర్.విజయరాజు, డిఎంహెచ్ఓ ఇన్ చార్జి డా.జ్యోతి, డిసిపివో సిహెచ్ సూర్యచక్రవేణి, మాస్టర్ ట్రైనీస్, వివిధ ప్రభుత్వ శాఖల కమిటీ సభ్యులు, అంగన్వాడీ కార్యకర్తలు, సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక కౌంటర్ల ద్వారా ఉల్లి, పామాయిల్ అమ్మకాలకు చర్యలు

**– జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం,మేజర్ న్యూస్:** నాణ్యమైన ఉల్లిపాయలు కిలో రూ.50,పామాయిల్ రూ.110 చొప్పున ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక కౌంటర్లు ద్వారా వినియోగదారులకు సరసమైన ధరలకు అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరేటు జిల్లా జాయింటు కలెక్టరు ఛాంబరులో సివిల్ సప్లైస్,మార్కెటింగు,హెూల్ సేల్ ఉల్లిపాయిల వర్తకులతో సమావేశమై వినియోగదారులకు అందుబాటు ధరలలో ఉల్లిపాయలు,పామాయిల్ అందించేందుకు జిల్లా జాయింటు కలెక్టరు సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మార్కెట్లో ఉల్లిపాయలు, పామాయిల్ ధరలు నానాటికి పెరుగుచున్నందున జిల్లాలోని వినియోగదారులకు భారంగా మారకూడదని సరసమైన ధరలకు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఉల్లిపాయలు, పామాయిల్ బల్క్ గా కొనుగోలు చేసి ఏడు నియోజకవర్గాల ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక కౌంటర్ ను మార్కెటింగు శాఖ ద్వారా ఏర్పాటుచేసి అమ్మకాలు చేపట్టడం జరుగుతుందన్నారు. లాభనష్టాలు లేకుండా హెూల్ సేల్ ధరకే అమ్మకాలు చేపట్టేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని, హెూల్ సెల్ వర్తకులు కూడా సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో డియస్ వో యన్.సరోజ, జిల్లా మార్కెటింగు శాఖ అధికారి కె.సునీల్ కుమార్, సిపివో కార్యాలయ సహాయ సంచాలకులు కె.శ్రీనివాస రావు, భీమవరం రైతు బజారు ఎస్టేటు అధికారి పి.కళ్యాణ్, ఉల్లి హెూల్ సేల్ వర్తకులు, ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరులో విజిబుల్ పోలీసింగ్



**ఏలూరు,మేజర్ న్యూస్:** డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ ఆదేశాలపై ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ,ఎస్ఐ మదీనా బాషా వారి సిబ్బందితో కలిసి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమం ఫుట్ పెట్రోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఏలూరు 1 టౌన్ పోలీస్ సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగంగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బంది వాహన తనిఖీలు నిర్వహించి హెల్మెట్ ఉపయోగాలను గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ రూల్స్‌ను అనుగుణంగా ధ్రువ పత్రాలు లేనటువంటి వాహనాలపై జరిమానాలను విధించారు. రహదారి ప్రమాదాల నివారణ కొరకు తీసుకోవ లసిన జాగ్రత్తలను గురించి ప్రజలకు అవగాహనను కల్పించారు. ఇన్స్పెక్టర్ సత్యనారాయణ అజంతా సెంటర్ వద్ద ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేస్తూ సాయంకాల సమయంలో ప్రజలు వారి గమ్యస్థానాలకు సురక్షితంగా చేరేలాగా ట్రాఫిక్ క్రమబద్ధీకరణ చేశారు.

## దేశ సమగ్రాభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలి



**భీమడోలు,మేజర్ న్యూస్:** దేశ సమగ్రాభివృద్ధికి అందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని , భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రధాన ఆచార్యులు బొమ్మ రవికుమార్ కోరారు. ఎన్సిసి ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం కళాశాలకు చెందిన ఎన్సిసి క్యాడెట్లు,జాతీయ సేవా పథకం వాలంటీర్ల భాగస్వామ్యంతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమాన్ని కళాశాల ప్రధాన అధ్యాపకులు రవికుమార్ ప్రారంభించగా, ఈ సందర్భంగా నిర్వహించిన ర్యాలీ భీమడోలు పురవీధుల్లో రెండు కిలోమీటర్ల పొడవున కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు దేశ ఐక్యత ప్రాముఖ్యత గురించి వివరించారు. ప్రాంతీయ ,భాష ,మత భేదాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉన్నప్పుడు అభివృద్ధిని సాధించగలమని ఉద్బోధించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్సిసి విభాగం కు చెందిన కెప్టెన్ శివ శంకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు శశికాంత్, నాగరాజు, అధ్యాపకులు భవాని సింగ్ ,మాధవి పాల్గొన్నారు.

# 5న సాగునీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్



## - 8న ఎన్నికలు -కొయ్యలగూడెం సబ్-డివిజన్‌లో 54 సంఘాలు
## - 1881లో బైనేరు వాగుపై నిర్మించిన బందకట్టు సాగు నీటి పథకం

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** సాగునీటి సంఘాలకు డిసెంబరు 8న ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించన ఎన్నికల నోటిఫికేషన్‌ను డిసెంబరు5న ప్రభుత్వం విడుదల చేయనుంది. 1997లో ఆంధ్రప్రదేశ్ నీటిపారుదల వనరులు, రైతుల యాజమాన్య చట్టం పేరుతో నాటి రాష్ట్ర ప్రభుత్వం చట్టం తీసుకువచ్చింది. ఆ చట్టం వచ్చిన తరువాత మొదటిసారిగా 1997లోనూ, 2008లోనూ రాష్ట్రం విడిపోయిన తరువాత విభజిత ఆంధ్రప్రదేశ్ లో 2017 ఏప్రియల్ లోనూ, సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. ఏడున్నర సంవత్సరాల తరువాత ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఈ సంఘాల ఎన్నికలు నిర్వహిస్తుంది. జలవనరుల శాఖ కొయ్యలగూడెం సబ్-డివిజన్ పరిధిలో చిన్న తరహ సాగునీటి పథకాల నిర్వహణకు 5 ఇంజనీరింగ్ సెక్షన్లు ఉన్నాయి. కొయ్యలగూడెం మండలంకుసంబంధించి బందకట్టు సెక్షన్, గోపాలపురం, దేవరపల్లి, నల్లజర్ల, తాడేపల్లిగూడెం మండలాలకు విడివిడిగా నీటి పారుదల సెక్షన్లు ఉన్నాయి. ఆ సెక్షన్లకు అసిస్టెంట్ ఇంజనీర్లు కూడా ఉన్నారు. ఈ సబ్-డివిజన్ పరిధిలో మొత్తం 54 సాగు నీటి సంఘాలు ఉన్నాయి.కొయ్యలగూడెం(బందకట్టు) సెక్షన్‌లో బందకట్టు ప్రాజెక్టుతో పాటు మరికొన్ని చిన్న తరహ సేద్యపునీటి చెరువులు ఉన్నాయి. వీటికి మండలంలో 12 నీటి సంఘాలు ఏర్పాటు చేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు ఆయా మండల తాహాశీల్దార్ల పర్యవేక్షణలో జరుగుతాయని స్థానిక సబ్-డివిజన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్.రవీంద్రబాబు 'మేజర్‌న్యూస్'కు తెలిపారు.సంఘాల ఎన్నికలు నిర్వహణ ప్రక్రియ గురించి ఆయన వివరించారు.ఆయా ప్రాదేశిక నియోజకవర్గాలకు సంబంధించి, ఆయకట్టు లబ్ధిదారులు మొత్తంఒకొక్క వర్గానికి నామినేషన్లు వేయవచ్చు. ఆయా ప్రాదేశిక నియోజకవర్గాల పరిధిలో ఎంపిక చేసిన గ్రామంలో ఎన్నికలు నిర్వహిస్తారు. ఎన్నికల నిర్వహణ మూడు విధాలుగాఉంటుందని,అక్కడి పరిస్థితులు, సభ్యులు (రైతులు) అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని ఆయా విధానాల్లో ఎన్నికల ప్రక్రియ ఉంటుందని డీ.ఈ.ఈ. వివరించారు. రైతులు ఏకగ్రీవానికి అంగీకరించకపోతే, ఓటర్లకు చీటీలు ఇచ్చి బ్యాలెట్ ఎన్నిక జరుపుతారు. అదే రోజున ఓట్ల లెక్కింపు, ఎన్నికల ఫలితాల ప్రకటన జరుగుతాయని డీ.ఈ.ఈ. చెప్పారు. బందకట్టు ఎన్నికకు సంబంధించి, బందకట్టు ప్రాజెక్టు బుట్టాయగూడెం మండల పరిధిలో ఉన్నందున ఆ ప్రాజెక్టుకు సంబంధించిన నీటి సంఘం ఎన్నికలు బుట్టాయగూడెం తాహాశీల్దార్ పర్యవేక్షణలో జరుగుతాయని చెప్పారు.

కొయ్యలగూడెం మండలంలో మిగిలిన 11నీటి సంఘాలకు ఆయా గ్రామాల్లో యధావిధిగా కొయ్యలగూడెం మండలంలోనే ఎన్నిక జరుగుతుందని వివరించారు. బందకట్టు (కొయ్యలగూడెం) సెక్షన్ పరిధిలో 3వేల186 మంది రైతులు (సాగునీటి వినియోగదారు) ఉన్నారని రవీంద్ర బాబు తెలిపారు.

# తుఫాను హెచ్చరికలతో ఆందోళన వద్దు

## - ముందస్తు కోతలు,నూర్పిడి చేయవద్దు : జేసీ దాత్రి రెడ్డి

**ముదినేపల్లి,/మండవల్లి,మేజర్‌న్యూస్:** తుఫాను భయంతో గాబరాపడి ఎవరూ ముందస్తు కోతలు, నూర్పిడికి పాల్పడవద్దని,రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను కొనుగోలు చేస్తామని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి చెప్పారు. మండవల్లి, ముదినేపల్లి మండలాలలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం జేసీ సందర్శించి ధాన్యం కొనుగోలు ప్రక్రియను జేసీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ వాతావరణశాఖ చేత జారీచేయబడిన తుఫాను హెచ్చరికల విషయమై రైతులెవరూ ఆందోళన చెందవద్దని, జిల్లాలో ఇప్పటికే సూర్చబడిన ధాన్యం కొనుగోలు, రవాణా చేయుటకు ఇప్పటికి తగినన్ని గోనెసంచులు రవాణా వాహనములతో సహా అన్నిరకాల ఏర్పాట్లు పూర్తి చేసి ప్రభుత్వ యంత్రాంగం తుఫాన్ను ఎదుర్కొనడానికి సర్వ సన్నద్ధముగాఉందన్నారు.రాగల తుఫాను ప్రభావము జిల్లాలో కేవలం పోలవరం, ముదినేపల్లి, కైకలూరు,కలిదిండి మండలాల పై మాత్రమే పాక్షిక ప్రభావం ఉంటుందని, అందుకు తగిన విధంగా జిల్లా యంత్రాంగం ముందస్తు చర్యలుతీసుకుందని, కావున రైతులు ఎటువంటి



ఆందోళన చెందవద్దని జేసీ రైతులకు విజ్ఞపిచేశారు.అనంతరం ముదినే పల్లి మండలం వడాలిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ప్రక్రియను అనంతరం వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ కేంద్రాన్ని జేసీ పరిశీలించారు. జేసీ వెంట పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, రెవిన్యూ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల అనర్థాలపై విస్తృత ప్రచారం

## నిరోధానికి గట్టిగా కృషి చేయాలి : జిల్లా కలెక్టర్ నాగరాణి



**భీమవరం,మేజర్‌న్యూస్:** బాల్ వివాహ ముక్త్ భారత్" అనే జాతీయ ప్రచార కార్యక్రమాన్ని న్యూఢిల్లీ విజ్ఞాన్‌భవన్ నుండి కేంద్ర మహిళా,శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణాదేవి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్ర మహిళా,శిశు అభివృద్ధి శాఖ మంత్రి సావిత్రి ఠాగూర్, ఆ శాఖ కార్యదర్శి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, సంబంధిత శాఖ అధికారులతో కలిసి పాల్గొని కార్యక్రమాన్ని వర్చువల్‌గా తిలకించారు. అనంతరం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయించారు. తదుపరి బాల్య వివాహాలను ప్రోత్సహిస్తే అమలు చేసే చట్టాలపై రూపొందించిన సమాచార గోడ ప్రతిని జిల్లా కలెక్టర్ చేతుల మీద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చదలవాడ నాగరాణి మాట్లాడుతూ "బాల్ వివాహ ముక్త్ భారత్" ప్రచారం ద్వారా దేశాన్ని బాల్య వివాహ రహితంగా మార్చడంపై దృష్టి సారించడం జరిగిందన్నారు. దీని ద్వారా విద్య, నైపుణ్యం,ఎంటర్ప్రైజ్, వ్యవస్థాపకతను ప్రోత్సహించడానికి వీలవుతుందన్నారు.బాల్య వివాహాలపై పోలీసులకు సమాచారం అందించడానికి డయల్ 100,112 నెంబర్లను వినియోగించాలన్నారు. అలాగే చైల్డ్ లైన్ హెల్ప్ నెంబర్ 1098 కు కాల్ చేయాలని, సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారి బి.సుజాతరాణి, జిల్లా బాలల సంరక్షణఅధికారి ఆర్.రాజేష్,డిఎంహెచ్వో డా.డి.మహేశ్వ రరావు, విద్యాశాఖ సహాయ సంచాలకులు కె.సంధ్య, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, ప్యానల్ లాయర్ కె.జ్యోతి, ఎంఎల్ఎస్ హెచ్ మెంబర్ అంబేద్కర్, వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ సిహెచ్ ధనలక్ష్మి, క్రాఫ్ కోఆర్డినేటర్ ఆర్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సభ్యత్వ నమోదు అందరూ వినియోగించుకోవాలి

## - టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీరామమూర్తి



**టి.నర్సాపురం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు అందరూ వినియోగించుకోవాలని, 100రూపాయలు చెల్లించి 2సంవత్సరాలకు సరిపడా సభ్యత్వం తీసుకుంటే ఇన్సూరెన్స్ తో పాటు ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమాతో పాటు నిరుపేద పిల్లలకు యన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్యను అందిస్తారని వివరించారు.దేశంలో ఏ రాజకీయ పార్టీ కూడా చేయనివిధంగా కార్యకర్తల సంక్షేమంకోసం తెలుగుదేశం పార్టీ పనిచేస్తుందని ,కార్యకర్తల సంక్షేమ నిధి కన్వీనర్ నారాలోకేష్ నిరంతరం కార్యకర్తల కష్టాల్లో భాగస్వామ్యం అయి పార్టీ కార్యకర్తలను కుటుంబ సభ్యులలా చూసుకుంటున్నారని,ఈఅవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని జయ్య వరపు శ్రీరామ్మూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ టిడిపి అధ్యక్షుడు నాయుడు రామకృష్ణారావు గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి ,బండివారిగూడేం సర్పంచ్ నాళం కాశీ, జోనుబోయిన దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుకు ఎమ్మెల్యే రోషన్ సన్నాహాలు



**చింతలపూడి,మేజర్‌న్యూస్:** చింతలపూడి నియోజకవర్గంలో విదేశీ పెట్టుబడులతో మెగా ఇండస్ట్రియల్ క్లస్టర్ పార్క్ ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్. ప్రతిపాదనను పరిశీలించిన ప్రభుత్వం తదుపరి చర్యలకు ఆదేశించింది. ఎమ్మెల్యే ప్రతిపాదనను సానుకూలంగా స్పందించిన సుముఖత వ్యక్తంచేసిన ప్రభుత్వపెద్దలు. మంగళవారం పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్ యువరాజుతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ భేటీ అయ్యారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుపై మౌలిక సదుపాయాలు, వనరులు,పెట్టుబడులు ఇతర అంశాలపై సుదీర్ఘం గా చర్చించిన ప్రభుత్వ కార్యదర్శి యువరాజు శాసనసభ్యులు రోషన్ కుమార్

# విద్యార్థులకు అండగా నిలిచిన ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు,మేజర్‌న్యూస్:** 'ఇది మీ ప్రభుత్వం తల్లి - మీ శ్రేయస్సే మాకు ముఖ్యం -మీకు ఎప్పుడూ ఏ విషయంలో ఎలాంటి అసౌకర్యం కలిగిన సంబంధిత అధికారులకు చెప్పండి - అయినా ఆ సమస్య పరిష్కారం కాకపోతే నేరుగా నా మొబైల్ నెంబర్‌కి కాల్ చేసి చెప్పండి- నేనే వస్తాను మీకోసం": విద్యార్థిని, విద్యార్థులకు అండగా నిలిచిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్య ఆర్టీసి బడి బస్సు ఆలస్యం వల్ల తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థిని, విద్యార్థులకు అండగా నిలిచారు. బుధవారం రాత్రి నిర్దేశిత సమయం కన్నా చాలా ఆలస్యంగా ప్రయాణిస్తున్న ఆర్టీసి బడి బస్సును చూసి వంగూరు గ్రామం వద్ద బస్సులోని విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే ఏలూరు నుంచి వంగూరు, జగన్నాధపురం వచ్చేఆర్టీసీ బడిబస్సు నిత్యం ఆలస్యంగా రావటంతో స్కూల్ , కాలేజీలు నుంచి ఇంటికి చేరే సరికి చాలాఆలస్యం అవుతుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి తమ సమస్యను చెప్పుకుని విద్యార్థులు వాపోయారు. తక్షణమే జిల్లా ప్రజా రవాణా అధికారితో ఫోన్లో మాట్లాడిన ఎమ్మెల్యే అదనపు బస్సులు ఏర్పాటుతో పాటు విద్యార్థులను సమయానికి తమ గ్రామాలకు చేర్చేలా సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.